అనుదినం జనస్వరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 15 జనవరి 2023

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన మల్లం శ్రీను గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. సమాచారం తెలుసుకొన్న డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం అతనిని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బోళ్ల శ్రీనివాస్, గరిసే రవి, బత్తిని లింగయ్య, పబ్బు సురేందర్, బత్తిని సహదేవ్, కంకల కిష్టయ్య, కలుకూరి చంద్రయ్య పల్లెర్ల రాజు, పల్లెర్ల సుధాకర్, బత్తిని పాండు, ఎడవెల్లి మల్లేష్, సాయి పాల్గొన్నారు.

పైళ్ల ఫౌండేషన్ ద్వారా క్రికెట్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి క్రీడా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి టీం కి శనివారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన క్రికెట్ కిట్లను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మే లింగస్వామి, మాందాపురం సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, కల్యాకారి రాములు వెలువర్తి, క్రీడా కమిటీ అధ్యక్షులు కూచుమల్ల సుధాకర్, నాగేల్లి యాదగిరి, నాగేల్లి రాము, గౌరవ సలదారులు మల్లం రమేష్ రమేష్ ,ఉక్కుర్తి లక్ష్మణ్, కూచిమల్ల నాగేష్, మల్లం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి





- ఊరూవాడా భోగీమంటలు
- ఇండ్ల ముందు రంగవల్లులు
- అలరించిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రజలు శనివారం ప్రకృతిని కొలుస్తూ భోగి పండగను వైభవంగా నిర్వహించారు. భోగి పండగ పాయసం తీపితో ప్రారంభిస్తూ, సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. ఊరూ,వాడల్లో తెల్లవారుజామునే భోగిమంటలు వేసి నృత్యాలు చేశారు. మహిళలు తమ ఇండ్ల ముందు రకరకాల రంగవల్లులు వేశారు. అందులో గొబ్బెమ్మలు పెట్టారు. గంగిరెద్దుల వారు తెల్లవారుజామునే గ్రామాల్లోకి వచ్చి తమ నాధస్వరంతో గంగిరెద్దులతో విన్యాసాలు చేయించారు. హరిదాసులు సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. సూర్యాపేట జిల్లాకేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు పాల్గొని భోగి మంటలు ప్రారంభించారు. కుటుంబ సభ్యులకు గంగిరెద్దు తో దండం పెట్టించారు.చిన్నారులు, యువత మాంజా దారంతో పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో క్రీడాపోటీలు, ముగ్గులు, మెహందీ పోటీలు నిర్వహించి ప్రతిభకనబర్చిన వారికి, పాల్గొన్నవారికి బహుమతులు ప్రదానం చేశారు.



ఆవులూరి కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఆవులూరి కృష్ణయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు , మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన ఆవులూరి కృష్ణయ్య సంతాపసభకు పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణయ్య ఈ ప్రాంత పరిధిలో జరిగిన రైతులు, రైతు కూలీలు, పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణకు కృషిచేయటంతో పాటు ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) నాయకులకు, ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకోవటంలో ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు. కృష్ణయ్య స్ఫూర్తితో భవిష్యత్తులో పేదలు, రైతులు, రైతు కూలీల పక్షాన ఉద్యమాలు నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, షేక్ యాకూబ్, ఎలుగూరి గోవిందు, చినపంగు నర్సయ్య, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మీగడ రాములు, చింతకుంట్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ తిమ్మాపురం నుండి కలెక్టరేట్ వరకు ..

20న పాదయాత్రను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతూ సర్వం కోల్పోతున్న బిబీఎన్ తిమ్మాపురం గ్రామ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 20న బీఎన్‌తిమ్మాపురం గ్రామం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర ను, 20, 21 తేదీలలో 48 గంటల కలెక్టరేట్ ఎదుట ధర్నా , వంటావార్పు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపి జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని నిర్వాసితుల సమస్యల పరిష్కారాని కోసం బస్వాపూర్ రిజర్వాయర్ క్యాంపు కార్యాలయం దగ్గర 47 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామస్తులు తాము కోల్పోతున్న భూములకు పాత అవార్డును తొలగించి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లు , ఇండ్ల స్థలాలు కోల్పోతున్న వారందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, జీవనాపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, గ్రామంలో చదువుకున్న యువతి యువకులకు డ్యాములో, యాదాద్రి టెంపుల్ లో ఉద్యోగం ఇవ్వాలని, పట్టా భూములను ప్రభుత్వ భూములకు ఒకేసారి నష్టపరిహారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్షలకు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం నిర్వాసితులు భోగి మంటలు పెట్టి ప్రభుత్వ వైఖరికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడత శారద ఆంజనేయులు యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచి రావుల అనురాధ నందు, హై స్కూల్ చైర్మన్ ఉడుత మహేందర్, గ్రామ ప్రజలు అన్నపు గణేష్, దొంతన ప్రభాకర్, ఎడ్లా చిన్న సత్తిరెడ్డి, జిన్న నరసింహ, జూపల్లి దేవేందర్, బిక్షాల ఉప్పలయ్య, జూపల్లి సత్తమ్మ, గూడూరు మనమ్మ, ఉడుత సత్తమ్మలు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ...

మహిళలు ఉద్యమించాలి

- మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి పదంలో నడుస్తుందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాలలో శనివారం నాడు జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న మహిళలపై వివక్షత కొనసాగుతుందని మహిళల్ని వంటింటికే వేదాలు పరిమితం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు సెల్ ఫోన్లు, టీవీల తప్పుడు సీరియల్‌ల వల్ల విష సంస్కృతి పెరుగుతుందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది ముగ్గుల పోటీలు నిర్వహించే మహిళ యువజన విద్యార్థి సంఘాల నాయకులను అభినందించారు.



ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేదలు సరైన తిండి లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు పౌష్టికాహార లోపం వలన రక్తహీనత వంటి అనేక జబ్బులు వస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు చదువుతోపాటు పిల్లలకు అన్ని రకాల ఆటలు నేర్పించాలని కోరారు. .తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం ,చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా నాయకురాలు పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని, వారి ఆశయ సాధన కోసం నేటి మహిళలు పనిచేయాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీ, మెహంధీ పోటీల్లో పాల్గొన్న విజేతలకు చెరుపల్లి సీతారాములు, ప్రభావతిలు బహుమతులు అందజేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, శీలా రాజయ్య మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, మేడి సుగుణమ్మ, బొడ్డు లక్ష్మి, బద్దుల మమత, డీవైఎఫ్ఐ నాయకులు జిట్ట రమేష్, వడ్డగాని మహేష్, స్వామి, వార్డు కౌన్సిలర్ జడల పూలమ్మ జ్యోతి,శ్రీదేవి, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈసం రాజు, సూర్యనారాయణ, జిట్టా సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలి

- ఉచిత విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా మాత్రమే,
- వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్ప సిద్ధికి తార్కాణం -మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణా లో జరుగుతున్న అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణా విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రూపొందించిన 2023 డైరీ , క్యాలెండర్ ను శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కొత్త జిల్లాల ఏర్పాటు విద్యుత్ కాంట్రాక్టర్లతో పాటు యావత్ రైతాంగానికి ఎంతో దోహద పడుతుందన్నారు.సుదూర ప్రాంతాల నుండి ట్రాన్ఫార్మర్స్ ఇతర పరికరాలు సరఫరా చేసే భారం తప్పిందని గుర్తు చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు తో విద్యుత్ శాఖా జిల్లాల వారిగా స్టోర్స్ ప్రారంభించడంతో మారు మూల ప్రాంతాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ లతో పాటు ఇతర పరికరాలు సరఫరా సులభ తరమైందన్నారు.యావత్ భారత దేశంలో వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ నందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ కే మాజిద్, తెలంగాణా విద్యుత్ లైసెన్సింగ్ బోర్డ్ డైరెక్టర్ పర్వతాలు, అసోసియేషన్ సూర్యాపేట ప్రెసిడెంట్ వేణుగోపాల్, హుజుర్నగర్ ప్రెసిడెంట్ జానకి రామిరెడ్డి, నల్గొండ ప్రెసిడెంట్ యాదగిరి, సత్తిరెడ్డి,వహీద్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గులు

- సీపీఐ(ఎం(రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గులని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.ఆ పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలుమల్లు స్వరాజ్యం స్మారకంగా శనివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆమె ప్రాంభించి మాట్లాడారు. మహిళలందరూ ముగ్గుల ప్రాధాన్యతను గుర్తించి చాలా అద్భుతమైన ముగ్గులు వేశారని పేర్కొన్నారు. ముగ్గుల్లో ప్రజలకు సందేశం ఇచ్చే విధంగా దేశ వ్యవసాయ రంగాన్ని, దేశ సైనికులను కాపాడు కుందామని సందేశం ఇవ్వడం శు భపరిణామం అన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరించాలని ఆడపిల్లల రక్షణ కోసం పాటుపడాలని భేటి బచావో భేటి పడావో అంటూ అనేకమంది మహిళలు పిలుపునిచ్చారని తెలిపారు. పండగల ప్రాధాన్యతను గుర్తించి సంస్కృతీచ సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. కుల, మతాలకతీతంగా ప్రజలు పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ ,తృతీయ చతుర్ధ ,పంచమ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, జిల్లా కమిటీ సభ్యులు ఏలుగూరి గోవిందు, చిన్నపంగి నరసయ్య, సిఐటియు టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య ,డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, జే న్యూస్ రీడర్ జ్యోతి, వాసులు శివ, ఉదయమ్మ, లలిత, శ్రీలత , తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ- తుంగతుర్తి



ప్రజాసంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ మేరకు ఎమ్మెల్యేకు కార్యకర్తలు ఘనంగా ఎడ్లబండి పై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే కిశోర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు.అందులో భాగంగానే దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా తెలంగాణలో అమలుపరిచిన సంక్షేమ పథకాలు లేవని అన్నారు. రాష్ట్రంలో 1400 గురుకులాలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ మేరకు గ్రామ అభివృద్ధి కోసం 35 లక్షల నిధులను మంజూరు చేశారు. సొంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా తుంగతుర్తి పీహెచ్సీ ని వెంపటికి తరలించినట్లు తెలిపారు . అనంతరం ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని గత పాలకులు నిర్లక్ష్యంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కిశోర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-మోత్కూర్



క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని ఎంపీపీ రచ్చ కల్పన, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడా పోటీల్లో శనివారం వారు పాల్గొన్నారు. మదర్ డెయిరీ డైరెక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి యువకులతో కలిసి కబడ్డీ ఆడి ఉత్సాహపర్చారు. పండుగ సమయంలో గ్రామీణ క్రీడలు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలుగులోకి తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెబోయిన మల్లేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్, గ్రామ నాయకులు, యువకులుపాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవ తెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల బాకీ ఆనందం అనారోగ్యంతో మృతిచెందాడు. కుటుంబ సభ్యులను శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి పరామర్శించి క్వింటా బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు దీప ,మాజీ సర్పంచ్ శంకరయ్య , పాల సంఘం మాజీ చైర్మన్ దశరథ ,నాయకులు గాజుల అంజయ్య, బిక్షపతి ,గణేష్ ,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన కుంభం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నాంపల్లి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని శనివారం ఉదయం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర



చేపల వేటకు వెళ్లి వెళ్లి వచ్చిన వ్యక్తి ఇంటివద్ద గుండె పోటుతో మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ పచ్చిపాల పరమేష తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13 వ తేదీన పెద్దగూడెం గ్రామానికి చెందిన మర్రి చెన్నయ్య (44) అదే గ్రామానికి చెందిన బాలయ్య, వెంకటేశ్వర్లుతో కలిసి చెరువులోకి చేపలకు వెళ్లారు. చేపలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చారు. 13 తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో చేతిలో నొప్పివస్తుందని కుటుంభ సభ్యులతో చెప్పగా వెంటనే ఆస్పత్రికి త్సరాలిస్తుండగా మార్గ మధ్యలో 11 గంటల సమయంలో మృతి చెందారని తెలిపారు. శనివారం మృతిని కుమారుడు కోటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తూన్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

- క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

సమాజ నిర్మాణంలో యువత కీలకంగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం



మాడుగులపల్లి

మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామీణ వాలీబాల్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక లాంటి వారని, తాత్కాలిక ప్రలోభాలకు తలొగ్గి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మంచి నాయకులను ఎన్నుకునే బాధ్యత యువకులపై ఉంటుందని, సమ సమాజ నిర్మాణం కోసం నీతి నిజాయితీతో ప్రజల కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని కోరారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచిగా స్థిరపడవచ్చు అని చెప్పారు. క్రీడల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చున్నారు. క్రీడాకారులు గ్రామానికే పరిమితం కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తమ ప్రతిభను చాటాలని కోరారు. జాతీయస్థాయిలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. యువకుల సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన శశిధర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పతాని శ్రీను, మండల నాయకులు బంటు రాజు, క్రీడల ఆర్గనైజర్స్ బొడ్డు శివ, రాంబాబు, బొల్లెపల్లి రాజు, భూపతి శ్రీకాంత్, నక్క ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం షాబునగర్ ముత్తిరెడ్డి కుంట ప్రాంతాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ



మిర్యాలగూడ

సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారని చెప్పారు. ఆనాటి సాంప్రదాయాలను మర్చిపోకుండా ముగ్గుల ద్వారా నేటి యువతకు గుర్తు చేయాలన్నారు. మహిళలు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. నేటి సమాజంలో మహిళలు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరాలక్ష్మి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడల పరుశురాములు, ఆయూబ్, గాదె పద్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, పట్టణ అధ్యక్షురాలు అరుణ, చెనగని యాదగిరి, రాములమ్మ, పల్లా బిక్షం, బంటు రామారావు, యేసు, కోడైరెక్క మల్లయ్య, డబ్బికార్ పాండు తదితరులు



చిట్యాలటౌన్

పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీ అనంతరం జరిగిన సభకు మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మెన్ చిరుమర్తి మనోజ్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, గుండెబోయిన సైదులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య పందిని గీతా రమేష్, సిరి వేరు మౌనిక శేఖర్, పార్టీ నాయకులు దాసరి నరసింహ ,రుద్రవరం యాదయ్య ,గంట శ్రీనివాస్ రెడ్డి ,షీలా సత్యనారాయణ, జగన్ బిక్షం రెడ్డి ,చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

- ఆర్డీఓ జయచంద్రారెడ్డి
- అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లగొండ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో తిప్పర్తి మండలంలోని 10 గ్రామాలలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలు, మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రదానం చేసి మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం కోసం జన విజ్ఞాన వేదిక, ఈతరం యూత్ అసోసియేషన్ ముందుకు వచ్చి గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, మండల వ్యాప్తంగా ఉన్న యువకులకు క్రికెట్ టోర్నమెంట్లో నిర్వహించి బహుమతి



నల్లగొండ

ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. మహిళలలో సృజనాత్మకత వెలికి తీసి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో గ్రామంలోని మహిళలంతా ఒకచోట చేరి నిర్వహించుకోవడం శుభ పరిణామని తెలిపారు.



నాంపల్లి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వాలకు తెలియజేసి అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడాలని యువతకు పిలుపునిచ్చారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని కోరారు. కుల మత ప్రాంత భేదాలు లేకుండా సామాజిక వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.

అనంతరం తిప్పర్తి మండలంలోని 10 గ్రామాలలో ముగ్గుల పోటీలలో, క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన మహిళలకు యువకులకు బహుమతి ప్రదానం చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మన్నెంబిక్షం, భీమగాని గణేష్ తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, ఆకటి లింగయ్య, గంటకంపు రమణయ్య, జంజరాల సైదులు, రాకేష్‌రెడ్డి, మైల సైదులు, సురేష్, గౌతమి, ఉమా, భిక్షం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : క్రీడలు శారీరక మానసిక ప్రశాంతత పెంపొందిస్తాయని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పున్న కైలాష్ నేత అన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సౌరబ్ సేనా అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై శనివారం క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో జరుగుతున్న ఉర్సు జాతర ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గడ్డం శ్రీను, సాయిరాం, సతీష్, గాదెపాక శ్రీకాంత్, కోరే రవి, కోనేటి నరేష్, సాయి, కర్నె వెంకటయ్యగడ్డం లవ, కుశ, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ

మర్రిగూడ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల పట్ల యువత ఆసక్తి కలిగి ఉండాలని బీఆర్ఎస్వి నాయకులు, ఎంపీటీసీ సిలువేరు విష్ణు అన్నారు. శనివారం మర్రిగూడ మండలం దామర భీమనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యువతను ప్రోత్సహించడంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ముందుంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన జెడ్పీటీసీ టోర్నమెంట్ నిర్వహణ ఖర్చుల నిమిత్తం పంపించిన రూ.10 వేల నగదును క్రీడాకారులకు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నడిమింటి శ్రీను, జిల్లా కృష్ణ, మునగారి నాగిరెడ్డి, ముత్తయ్య జిల్లా రాజు, కాసారపు రత్నం, గొరిగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగం, సహనం అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ

ప్రతి మనిషిలోనూ కోపం, ద్వేషం, స్వార్థం సంకుచితత్వం నశించాలని, ప్రేమ, కరుణ, ఆత్మీయత, త్యాగం, సహనం అలవార్చుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం జిల్లా కేంద్రంలోని భోగి సందర్భంగా తమ క్యాప్ కార్యాలయంలో భోగి వేడుకలను, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. సందర్భంగా ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



నల్లగొండ

కార్యక్రమంలోగ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మెన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి భువనగిరి దేవేందర్, అధికార ప్రతినిధి సంధినేని జనార్దన్‌రావు, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ, శేఖర్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దుబ్బరూప, చక్రవర్తి, పాలకూరి యాదయ్య, వీరాచారి, వీరమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయానికి ప్రతీక భోగి పండుగ

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

చెడు పై మంచి విజయానికి ప్రతీక భోగి పండుగని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా



చిట్యాలటౌన్

కేంద్రంలోని భోగి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చెడుని మంటల్లో ఆహుతి చేసి మంచి చేయాలనేదే భోగీ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నట్లుగా భారతదేశం ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్న సందర్భంలో మళ్ళీ సంక్రాంతి పండుగ వరకు దేశానికి మంచి జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య వార్డు సభ్యులతో కలిసి శనివారం ఉదయం భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు భోగి సంక్రాంతి కనుమ పండుగలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి నరసింహ గుంజ నరసింహ పల్లపు సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : సంక్రాంతి పండుగకు ముందు రోజైన భోగి పండుగను శనివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తెల్లవారు జాము నుండే ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా మంగళ స్నానాలు ఆచరించి ముంగిళ్లల్లో రంగు రంగుల ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. గ్రామాల్లో ఏ వీధి చూసినా, ఏ ముంగిలి చూసిన రంగుల మయంగా కనబడింది. భోగి ప్రత్యేకథగా చెప్పుకునే పొంగలిని కుటుంబ సభ్యులు సమిష్టిగా ఆరగించారు. ఆయా పార్టీల నాయకులు, గ్రామపంచాయితీల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉంది. ఈ సాంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉండడంతో రేగు పండ్లను పిల్లల తల మీద పోసి పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోవాలని



పెద్దవూర

కోరుకున్నారు.

నాగార్జునసాగర్ : నందికొండలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం భోగి సంబరాల్లో భాగంగా నందికొండలోని పైలాన్, హిల్ కాలనిలలో పండుగ సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేసి మహిళలు భోగి మంటలు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. పాటలు పాడుతూ భోగి సంబరాలు చేసుకోగా చిన్నారులు, మహిళలతోపాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డైనమిక్ లీడర్ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూపు

- రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ ముద్దం నరసింహగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ శ్రేణులు ఒక చురుకైన, ప్రజాదారణ ఉన్న, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కోసం ఎదురుచూస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ ముద్దం నరసింహగౌడ్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజెపి పార్టీలను



ఢీకొట్టాలంటే మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో దమ్మున్న డైనమిక్ లీడర్ అవసరమని, ప్రతి మునుగోడు కార్యకర్త అదే కోరుకుంటున్నారని తెలిపారు. సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అత్యంత త్వరగా కాంగ్రెస్ అధిష్టానం చొరవ తీసుకొని మునుగోడు గెలుపు కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక యుద్ధ సైనికునిల పనిచేసి 2023 సాధారణ ఎలక్షన్‌లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సిద్దార్థ జంగయ్య, కుక్కడం ముత్యాలు, ఎస్.రమేష్, ఎన్. తిరుపతయ్య కొట్టం శీను, యాదయ్య, పంతంగి సుధాకర్, గ్యార యాదయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతిని చేశాడు... దళితురాలని వదిలేశాడు..

- పెళ్లి చేసుకుంటానని తీసుకెళ్లి గర్భం తీయించిన యువకుడు
- ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండల కేంద్రంలోని దళిత యువతని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని గర్భవతిని చేసి దళిత యువతివని పెళ్లికి నిరాకరించిన యువకుడుపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి బాధితురాలు ఇంటిదగ్గర విచారణ చేపట్టారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం...మునుగోడు మండల కేంద్రానికి చెందిన యాట విజయ్ పట్టణ కేంద్రానికి చెందిన దళిత యువతి కొన్ని రోజులుగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. గర్భవతి అయిన విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు ఆ యువకుడిని పెళ్లి చేసుకోమని నిలదీయడంతో పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి తీసుకెళ్లి గర్భాన్ని తొలగించి, దళిత యువతివని పెళ్లి చేసుకోనని నిరాకరించిన విజయ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో డీఎస్పీ విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు చేపట్టిన అనంతరం బాధితురాలికి న్యాయం చేస్తానని డీఎస్పీ పేర్కొన్నారు. ఆయన వెంట చండూరు సీఐ అశోక్‌రెడ్డి, మునుగోడు ఎస్సై సతీష్‌రెడ్డి సిబ్బంది తదితరులున్నారు.

అభివృద్ధి పనులు మార్చి నాటికి పూర్తి చేయాలి

- గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి
- పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



రూ.174 కోట్ల అభివృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పంచాయితీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గానికి రూ. 7.05 కోట్లతో గ్రామాల సీసీ రోడ్లకు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. రూ. 45.10 కోట్లతో ప్రతి గ్రామానికి 20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరై గ్రామాలలో పనులు జరుగుతున్నట్టు తెలిపారు. రూ. 16 కోట్లతో 80 గ్రామాలకు గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరయ్యాయని, పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో 105.12 కోట్లతో బీటీ రోడ్లకు నిధులు మంజూరు కావడం జరిగిందని గుర్తు చేశారు. 41. 59 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మత్తులు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్ అండ్ బీ, బీటీ రోడ్లకు రూ.33 కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్ తండాలకు రోడ్లకు రూ.30.53 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఎస్డిఎఫ్ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కింద సీసీ రోడ్లను మార్చి చివరినాటికి నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పంచాయతీరాజ్ డీఈలు లింగారెడ్డి, రామచంద్రారెడ్డి, ఏఈలు జీవన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల

బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చిట్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చిట్యాల పట్టణానికి చెందిన ఏరుకొండ మహేష్ (28) పట్టణ శివారులో గత కొంత కాలంగా హెూటల్ పని చేస్తున్నాడు. వృత్తిరీత్యా హెూటల్లో పని ముగించుకొని రోడ్డు దాటుతుండగా హైదరాబాద్‌కు వెళుతున్న బస్సు మహేష్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

బస్సులో మంటలు తప్పిన ప్రమాదం

కావేరి ట్రావెల్స్ బస్సు ప్రయాణికులతో జాతీయ రహదారి65పై శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి నెల్లూరుకు వెళుతున్న క్రమంలో చిట్యాల మండలం వేలిమినేడు గ్రామ పరిధిలో శనివారం తెల్లవారుజామున 2 గంటలకు ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో బస్సును నిలిపివేసి ప్రయాణికులను దించేయడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి 2 గంటల నుంచి బస్సు అక్కడే నిలిచిపోయింది. కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అనంతరం శనివారం ఉదయం 8 గంటలకు ట్రావెల్స్ యాజమాన్యం వేరొక బస్సును ప్రయాణికుల కోసం వేరొక బస్సును పంపించారు.

బీసీల కులగణన చేపట్టాలని సీఎంకు లేఖలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా బీసీల కులగణన నిర్వహిస్తున్న బీహార్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో కూడా బీసీల కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖలు రాశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి బీహార్ రాష్ట్రంలో కుల గణన చేపట్టనున్నారని, దీన్ని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలని, కుల గణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు. బడ్జెట్లో కూడా ఆయా కులాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయన నాగేశ్వరరావుయాదవ్, జానపాటి రవి, ఫారూఖ్, దాసరాజ్ జయరాజ్, చేగొండి మురళియాదవ్, మురళి ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-చిట్యాల

ముఖ్యమంత్రి సహాయానిది అనే పథకం నిరు పేదలకు గొప్ప వరం లాంటిదని తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మరి రమేష్, ఉయ్యాల నరేష్, దొటి బుక్షం, కంచర్ల జన్నారెడ్డి, నకరికంటి వెంకన్న, మర్రి అశోక్, మహేష్, ఈదుల ప్రవీణ్, అంతటి వెంకన్న, గంగాపురం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊరుసు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హజ్రత్ సయ్యద్ సాబ్, షావలి సయ్యద్ సాబ్ దర్గా ఉత్సవాల చివరి రోజైనా శనివారం షేక్ మతాళి హబీబ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులందరూ కలిసిమెలిసి ఐక్యతగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిరుద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి ప్రశాంత్, సయ్యద్ జాఫర్, స్టీరింగ్ కమిటీ మెంబర్ చిత్రం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కొడ్తాల నాగరాజు, అడ్వకేట్ ముజీబ్, సిద్ధూ మనోజ్, వెంకటేష్, జాఫర్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి లేక భక్తుల ఇబ్బందులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డు, ఎన్‌హెచ్ 65 రోడ్డుకు దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ బాల నారసింహ స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఐతే ఈ నెల 8వ తేదిన దేవస్థానానికి వెళ్లే ప్రధాన రహదారి కొంత మంది రైతులు తమ వ్యక్తిగత కారణాల చేత దారికి అడ్డంగా జేసిబితో గుంత తవ్వి రోడ్డుకు అడ్డంగా మట్టి పోసి మూసి వేశారు. దీనివలన స్థానికంగా దేవస్థానానికి అనునిత్యం వివిధ గ్రామాల, పట్టణాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే ప్రజలకు అసౌకర్యంగా మారింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానంకి వెళ్లే మార్గం మూసివేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత 100 సంవత్సరాలుగా ఉన్నటువంటి బాటను మూసివేయడంతో భక్తులకు ఎలా వెళ్లాలో తెలియక బైకులు, కార్లు రోడ్డు పక్కన పెట్టుకొని సుమారుగా రెండు కిలోమీటర్లు చిన్న పిల్లలతో నడుచుకుంటూ స్వామివారి దర్శనానికి వెళ్తున్నారు. మరి కొంతమంది భక్తులు ఈ ప్రధాన దారి మూసి వేయడంతో ఎలా వెళ్లాలో తెలియక వెనుతిరిగి వెళ్తున్నట్టు సమాచారం. కొందరు చుట్టూ తిరిగి పంట పొలాల్లో నుంచి స్వామివారినీ దర్శించుకుని వస్తున్నారు. అదేవిధంగా ఈ ఆలయానికి, రైతుల పంట పొలాలకు వెళ్లే ప్రధాన రహదారి, ఇదే కావడంతో రైతులకు పొలాలకు ట్రాక్టర్లు వెళ్ళాలి అన్నా కష్టం అవుతుంది. గత సంవత్సరం మే నెల 2022 మున్సిపల్ నుండి రోడ్డు వెడల్పు కోసం రైతులతో మట్లాడి భారీగా నిధులు ఖర్చు చేసి ఇరవై ఫీట్లు ఉన్న రోడ్డును ముప్పై ఫీట్లుగా ఎర్పాటు చేశారు. ఇది కూడా ఇప్పుడు ఇరుకుగా మారింది కొందరు రైతులు మళ్ళీ వేసిన రోడ్డును కుదించారు. ఆలయానికి రహదారి ఏర్పాటు చేయాలని భక్తులు కొరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్య పెండింగ్ ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోని ఈ సమస్యను సాద్యమైనంత తొందరగా, శాశ్వత పరిష్కారం తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

కబ్బడ్డీ పోటీలు

నవతెలంగాణ-అర్వపల్లి



సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాల శనివారం నిర్వహించారు. కబడ్డీ పోటీలను జెడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్ ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నార ఎంపీటీసీ బొడ్డు బద్రమ్మ రామలింగయ్య. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు లతీఫ్, దబ్బెటి నరేష్,వేముల లక్ష్మణ్, ఉప్పుల లింగరాజు,వేముల గణేష్, ఉయ్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ సిమెంట్స్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-పాలకీడు



మండల పరిధిలోని భవానిపురం డక్కన్ సిమెంట్స్ కర్మాగారం యజమాన్యం, సిబ్బంది సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం.నాగమల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో కాలనీలోని ప్రజలందరూ సంఘటితమై తెల్లవారుజామునే భోగి మంటలు వేశారు. సాంప్రదాయ పూజలతో, మహిళలచే వేయబడిన రంగ వల్లులతో, పిల్లల కేరింతల, సందడులతో అత్యంత వైభవంగా భోగి పండుగను జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సంస్థ యాజమాన్యం తరపున మిఠాయిలను పంచారు.

కన్నుల పండువగా భోగీ వేడుకలు

- వేడుకల్లో పాల్గొని సందడి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

సంభరాల సంక్రాంతి పండుగ సూర్యాపేట లోగిళ్ళలో శనివారం తెల్లవారుజామున భోగి మంటలతో ఘనంగా ప్రారంభమయ్యింది , రంగు రంగుల రంగవల్లుల నడుమ భోగి మంటల కాంతులతో ఊరు , వాడల్లోని కూడళ్ళు సంక్రాంతి సంభారాల సంతోషాలను ప్రతిభింబిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో ఎటు చూసిన భోగి మంటల సందడులే కనిపించాయి. పలు కూడళ్ళలో జరిగిన భోగి మంటలు వేడుకల్లో మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు . వేడుకలకు మంత్రి రావడంతో మరింత ఉత్సాహంతో సెల్ఫీలు దిగారు స్థానికులు . జిల్లా కేంద్రంలో ఎన్నడు లేని విదంగా వార్డులల్లో ప్రజలు సామూహికంగా భోగి మంటలు వేసుకుని ఆడి , పాడారు. అందమైన రంగుల ముగ్గులు వేసి వాటి నడుమ గత సంవత్సరం సంక్రాంతి గొబ్బిళ్ళను , ఇంట్లో అరిష్టంగా భావించే పాత కర్రలను వేసి భోగి మంటలు వేసుకొని స్వాగతం పలికారు. పట్టణంలోని స్థానిక విద్యానగర్ చౌరస్తాలో వార్డు ప్రజలంతా పెద్ద ఎత్తున చేరి భోగి మంటల కాంతుల మధ్య



కోలాటం వేస్తూ ఆనందంగా నృత్యాలు చేసారు. పట్టణంలో జరిగిన వేడుకల్లో మంత్రి పాల్గొని సామూహికంగా ప్రజల నడుమ ఇలాంటి కార్యక్రమం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లుగా భారత దేశం కూడా ముందుకు సాగాలని , దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్న సందర్భంలో మళ్ళీ సంక్రాంతి పండుగ వరకు దేశంలో వారు ఆకాంక్షిస్తున్న మార్పు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు, గ్రంధాలయ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్ , కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, కాడారి సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణకేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



సూర్యాపేట

శ్రీనివాస్ దంపతులు,కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతుల ఆధ్వర్యంలో తమ తమ వార్డుల్లో భోగి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. తమ వార్డులో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమాన్ని మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రాంభించారు. అదేవిధంగా మిని ట్యాంకు బండ్ వద్ద యువత, మహిళలు,చిన్నారులు పతంగులను ఎగరవేశారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ గోదాదేవి శ్రీనివాస కల్యాణంలో విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఆయన సతీమణి సునీత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో కళ్యాణ మహోత్సవానికి పట్టు బట్టలు, తలంబ్రాలు సంప్రదాయబద్ధంగా ఇంటి నుండి తలపై పెట్టుకొని దేవాలయం వరకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ అందరి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

నేరేడుచర్ల : పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆవరణలో పుర పౌరులు భోగ భాగ్యాల భోగి సంబరాలు అంబరాన్నంటాయి. . చల్ల చల్లని చలిని సైతం లెక్కచేయకుండా శనివారం తెల్లవారుజామున శిశు మందిర్ ప్రాంగణాన్ని చేరుకుని ఆకాశాన్ని అంటే భోగి మంటలు వేశారు. భోగిల్లమ్మ భోగిల్లు భోగ భాగ్యాల భోగిల్లు అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. గంగిరెద్దులవారుబసవన్నతో ఆటలాడించారు. . ఈ భోగి సంబరాలలో నోముల మల్లేశంతాటికొండ శ్రీనివాస్ రెడ్డి, మా శెట్టి మోహన్, చామకూరి వీరయ్య గౌడ్,పమిడిమర్రి వాసు,కట్టా వెంకటరెడ్డి, కంది బండ రవి, సతీష్, మోహన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, దొంతిరెడ్డి వెంకటరెడ్డి వెంకటరత్నం, సత్యనారాయణ రెడ్డి తాళ్ల నరేందర్ రెడ్డి,దొంగరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ : రైతులకు, పల్లె వాసులకు ప్రీతి కరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలు పండుగ వాతావరణం సంతరించుకున్నాయి. పట్నాల నుండి పల్లెలకు చేరుకున్న ప్రజలు ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. పిండి వంటలు, భోగీ మంటల చుట్టూ జానపద గీతాలకు నృత్యాలు చేస్తూ భోగీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని నాగులపహాడ్ పంచాయితీ పరిధిలోని దుబ్బగుడెం గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గౌతమ్ రెడ్డిల ఆధ్వర్యంలో రైతులు, యువత భోగీ పండుగను శు క్రవారం రాత్రి వైభవంగా జరుపుకున్నారు. పంటలను చీడ పీడల



కోదాడరూరల్

నుండి రక్షించాలని ప్రార్థిస్తూ, సంప్రదాయ బద్దంగా పూజలు చేసి భోగీ మంటలు వేశారు. గ్రామంలో రైతులు, యువతీ, యువకులు ఒకచోట చేరి చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నారాయణ కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, వీరారెడ్డి, జగ్గారెడ్డి, దివ్య, శ్రీకల, సావిత్రమ్మ, మంగతాయి, లక్ష్మి దీప, శ్రీలత, రాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని తేజ విద్యాలయంలో సంక్రాంతి సందర్భంగా భోగి మంట వేసి విద్యార్థులు సంబరాలు శనివారం జరిపారు. ఈ సందర్భంగా సంప్రదాయ ముగ్గులు వేసి మధ్యలో గొబ్బెమ్మలు, చెరుకు గెడలు పెట్టి బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం జరిగింది. గాలి పటాలు తయారుచేసి ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దొంతు నాగమణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

"పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం"

నవతెలంగాణ-గరిడేపల్లి



పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటిటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజాసంఘాలలో చేరాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల సభ్యత్వం చేర్పిస్తూ ప్రజా పోరాటాలు చేసి తమ హక్కులను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అచ్చే దిన్ పేరుతో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి రెండు లక్షల కూడా ఇవ్వలేదని విమర్శించారు. వెంటనే కేంద్రం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, బంగారమ్మ, పెంటయ్య, బాలకృష్ణ, పిచ్చిరెడ్డి, సైదులు, పద్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాల మహానాడు జాతీయ గౌరవాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర అధ్యక్షుడు లక్షమల్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పివి రావు ఆశయాలను అంబేద్కర్ ఆలోచనలను తమ సంఘం ముందుకు తీసుకెళు తుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు కార్యక్రమంతో పాటు మిగతా సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా పేదలైన మాలలకు అందే విధంగా ప్రభుత్వం, అధికారులు చూడాలన్నారు. రాష్ట్రంలో 30 లక్షలకు ఓటర్లు ఉన్నారని అయినా ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, పించన్లు, బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని, ఇతర పథకాలన్నీ అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు సూదుల రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాలే రాములు, మహిళా అధ్యక్షురాలు స్వరూప, కవిత, నియోజకవర్గం అధ్యక్షులు గొల్లపూడి యోహాన్, తాళ్ల ప్రసాద్, శ్రీను, నీల, నరేష్, మందడి విశాల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లను పూర్తి చేసేందుకు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారని, ఆసక్తిగల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తును గడ్డిపల్లి పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తుకు వచ్చే నెల 15 చివరి తేదీ అని, దరఖాస్తు చేసుకున్నవారికి ఏప్రిల్ 8న పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు https://telanganams.cgg.gov.in వెబ్సైట్‌ను చూడాలని తెలిపారు.

పెన్ పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లను పూర్తి చేసేందుకు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారని, ఆసక్తిగల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు https://telanganams.cgg.gov.in వెబ్సైట్ చూడాలని తెలిపారు. వివరాలకు 9133033320, 7981046143 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.



మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నాగారం

తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న మన గ్రోమోర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మన గ్రోమోర్ మేనేజర్ నాగయ్య, సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంక రెడ్డితో కలిసి శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి మహావిష్ణువు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు నిర్వహిస్తారని, అందులో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వేసురెడ్డి, లింగమల్లు యాదగిరి, ఫీల్డ్ స్టాఫ్ నరేష్, గ్రామపంచాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆహార సబ్సిడీలు ఎత్తేస్తే మోడీకి పతనం

నవ తెలంగాణ- మోతె



ఆహార సబ్సిడీ ఎత్తివేస్తే మోడీ ప్రభుత్వం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు హెచ్చరించారు .శనివారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోతలు పెట్టాలని చూస్తుందని వెంటనే ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరిగే ట్రాక్టర్ ర్యాలీలు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి కుంచం గోపయ్య ,మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, చేగువేరా, కెవిపిఎస్ మండల నాయకులు బాపనపల్లి నాగయ్య, వ్యకాస నాయకులు ఎడ్ల సైదులు, కుంచం రాములు ,పగిళ్ల లింగయ్య ,కుశ న పల్లి వెంకన్న ,ఎర్రబోయిన మలుసురు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందజేసిన ఎంపీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా నియమించిన మండల పరిధిలోని అంజలిపురం గ్రామానికి చెందిన అల్లాపూర్ నరేష్‌కు శనివారం ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. నిజాముద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు కుక్కల నాగరాజు, కన్వీనర్ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నవతెలంగాణ -నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోగల పాత నేరేడుచర్ల గ్రామం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగల సందర్భంగా జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిర ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్లా రక్తదానం ఎంతో విలువైనదన్నారు. 50 మందికి పైగా రక్తదానం చేసి రక్త దాతలుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కోదమగుండ్ల సరిత , పాత నేరేడుచర్ల గ్రామ యువత, పెద్దలు, మరియు జనచైతన్య ట్రస్ట్ సభ్యులు వంశీ, సాయి, శివశంకర్, రమేష్, శ్రీపతి, నవీన్ ,తిరుమల బ్లడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రీత కోరారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి మందులతోపాటు అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తారమ్మ, మాణిక్యమ్మ , జ్యోతి, పుష్ప, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు : పాలకీడు మండల గ్రామ పంచాయతీలో ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటాచారి కోరారు. శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. 18 సంవత్సరాల నిండిన వారు ఆధార్ కార్డ్ తీసుకొని రావాలని తెలిపారు. గ్రామ స్థాయిలోని ప్రజా ప్రతి నిధులు సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొంటూ మీ ద్వారా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.

సైదులు మృతికి సంతాపం

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రానికి చెందిన చిప్పలపెల్లి సైదులు ప్రమాదవశాత్తు శనివారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నాగారం మండల జెడ్పీటీసీ కడియం ఇందిరా పరమేశ్వర్ మృతిడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ. 5 వేల ఆర్థికసాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య, మాజీ సర్పంచ్ చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లీ చిరంజీవి, చిప్పలపల్లి మల్లేష్,మల్లేపాక సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, మల్లేపాక సోమయ్య ఆకారపు మధు తదితరులు పాల్గొన్నారు.



గోదా రంగనాయకుల వివాహ మహోత్సవం

నవ తెలంగాణ- నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకేశ్వరస్వామి వారి దేవస్థానం లో గొదా రంగనాయక స్వామి వార్ల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు అయిన శనివారం ఆలయ అర్చకులు ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, మరియు శ్రీపాదచార్యులు ఆలయ ధర్మకర్తలు పాల్వాయిశ్రీనివాసరావు పాల్వాయి రమేష్ లు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి, వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వివరణ గావించారు .

తిరుమలగిరి : మండల కేంద్రంలో కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. వైదిక బ్రాహ్మణులు రఘు స్వామి జరిపించగా ట్రస్టు సభ్యులు వ్యవస్థాపకులు గొట్టిపర్తి వెంకటేశ్వరరావు, దీన్ దయాల్ రాజేశ్వరి, పందిరి సత్యనారాయణ, సోమా లక్ష్మయ్య, హనుమంతరావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సోమాచారి, ధరావత్ సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ముదుంబ విష్ణు వర్ధనాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మహంకాళి రామప్ప శర్మ, రాకేష్ శర్మ వేద మంత్రాలతో కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఛైర్మెన్ అమరానాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో యాదా సురేష్, దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, హనుమంతరావు, నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, మాల్యాద్రి, వీరబాబు, వెంకన్న బాబు, ఉపేందర్, అనిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గులు

నవతెలంగాణ -చివ్వేంల



చివ్వేంల

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలు ముగ్గులని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, జడ్పీటీసి భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. శనివారం జెజెఆర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను మండల కేంద్రం లో నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి బొడ్డు తిరుపతమ్మ, రెండవ బహుమతి వరకట్టపు లక్ష్మి,మూడవ బహుమతి దగ్గుల ప్రణవి, నాలుగవ బహుమతి కుంచం శిరీష, ఐదవ బహుమతి కొప్పోజు నవ్య, ఆరవ బహుమతి ఇట్టమళ్ళ రేష్మ, పోటిల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచులఫోరం మండల అధ్యక్షులు ,గ్రామ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, మున్యానాయక్ తండ సర్పంచ్ బానోత్ బికారు నాయక్ , మున్యానాయక్ తండ ఎంపీటీసీ దారావత్ సుశీల సాగర్ నాయక్ చివ్వెంల గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు గ్రోమోర్ మేనేజర్ ఏ కృష్ణ గ్రోమోర్ సిబ్బంది. ఆంగోత్ బాబు వి బి కే మనే సుజాత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన అందరిలో స్నేహభావం పెంపొందుతుందన్నారు. పండుగ సమయాల్లో మహిళలంతా ఉత్సాహంగా ఉంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు అంజయ్య, నాయకులు సామ ఉపేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

18న బహిరంగ సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ -తుంగతుర్తి

సీఎం కేసీఆర్ ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్



తుంగతుర్తి

కిశోర్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ లు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల మందిని వచ్చే విధంగా కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు రజాక్, వివిధ మండలాల జడ్పీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్



కోదాడరూరల్

బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఎమ్మెల్యే ఆదేశానుసారం పార్టీ మండల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, శంకరశెట్టి కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గడిపూడి శ్రీకాంత్, సొసైటీ ఛైర్మెన్ ముత్తవరపు రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకటరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కలకొండ బాలకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు పత్తిపాక శ్రీనివాసరావు, కందరబోయిన వేలాద్రి, జమ్మలముడి నారాయణ, పొట్టా కిరణ్, కామిశెట్టి నర్సింహారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ కమిటీ, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దగుట్ట పేలుళ్లు, క్రషర్ నిలిపి వేసే వరకు ఆందోళన



నవతెలంగాణ- ఆత్మకూరు ఎస్

పెద్దగుట్ట పేలుళ్ల క్రషర్ నిర్వహణ నిలిపి వేసే వరకు ఆందోళన తప్పదని, అఖిలపక్షాల నేతల పై దాడికి పాల్పడిన పీఏసీఎస్ చైర్మెన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ ఎంల్ న్యూడేమోక్రసి ఆధ్వర్యంలో సుమారు 200మంది తో మండలకేంద్రం లో ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా న్యూడేమోక్రసి నాయకులు దేగల వెంకటకృష్ణ కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల వీరారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు పందిరి రాంరెడ్డి మీడియాతో మాట్లాడారు.మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి తన ఇష్టానుసారంగా పెద్దగుట్టపై బ్లాస్టింగ్ చేపడుతున్నాడని, క్రషర్ నిర్వహిస్తున్నాడని వారు ఆరోపించారు. తమ పంట పొలాలకు నివాస గృహలకు నష్టం జరగడమే కాకుండా కలుషిత వాతావరణంఏర్పడుతుందన్నారు.ఏఎస్ఐ అంతిరెడ్డి నిరసన కారుల తో మాట్లాడి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి వారి సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటకృష్ణ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, నాయకులు తంగళ్ళ వీరారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పాండు నాయక్, సత్యనారాయణ రెడ్డి, కర్ణాకర్, బిజెపి నాయకులు సైదులు, వీరేందర్,నరేందర్, కోటేష్ యాదగిరి నాగార్జున, లింగయ్య,, పోరెళ్ళ దశరథ ,గంటనాగయ్య, నర్సిరెడ్డి ఎల్లయ్య,గుణగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


చెడు పై మంచి విజయానికి ప్రతీక భోగి పండుగ

నవతెలంగాణ- చివ్వేంల

సంబరాల సంక్రాంతి పండుగ భోగి మంటలతో ఘనంగా ప్రారంభమయ్యింది , రంగు రంగుల రంగవల్లుల నడుమ భోగి మంటల కాంతులతో ఊరు , వాడల్లోని కూడళ్ళు సంక్రాంతి సంబరాల సంతోషాలను ప్రతిభింబిస్తున్నాయి. మండల కేంద్రం తో పాటు గ్రామగ్రామాన ఎటు చూసిన భోగి మంటల సందడులే కనిపించాయి. పలు కూడళ్ళలో జరిగిన భోగి మంటలు వేడుకల్లో మండల ప్రజాపతినిధులు, నాయకులు, ప్రజలు సామూహికంగా భోగి మంటలు వేసుకుని ఆడి , పాడారు , అందమైన రంగుల ముగ్గులు వేసి వాటి నడుమ గత సంవత్సరం సంక్రాంతి గొబ్బిళ్ళను , ఇంట్లో అరిష్టంగా



భావించే పాత కర్రలను వేసి భోగి మంటలు వేసుకుని చిన్న , పెద్దా కలిసి ఒక్క చోట చేరి భోగి మంటలతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు.



మానసికోల్లాసానికి క్రీడలు అవసరం



నవతెలంగాణ- ఆలేరు రూరల్ .

శారీరక ,మానసికోల్లాసానికి క్రీడలు అవసరమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు .శనివారం మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంక్రాత్రి క్రీడపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో యువకులు రాణించి గ్రామానికి మన మండలానికి పేరు తేవాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయికుమార్ ,బండి రాజు, గజరాజుల చందు, యశ్వంతు, శ్రీకాంత్ ,సతీష్, ఎలేందర్, మహేష్ ,సంపత్ ,నిఖిల్ ,కరుణాకర్. అరవింద్ .మనీష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే సంక్రాంతి పండగ పర్వదినం పురస్కరించుకొని డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో కాటమయ్య బస్తీలో నిర్వహించే ముగ్గుల పోటీని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కరపత్రాలను పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలకు మహిళలను ఆహ్వానించారు. డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, మొరిగాడు పృధ్వి, గాడి పెల్లి ప్రశాంత్, చిన్నం బాను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని కొలుస్తూ ఘనంగా భోగి పండగ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ప్రకృతిని కొలుస్తూ పట్టణ ప్రజలు భోగి పండగను వైభవంగా నిర్వహించారు. భోగి పండగ పాయసం తీపితో ప్రారంభిస్తూ, సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. బహదూర్ పేట, సాయి గూడెం, రెడ్డిగూడెం , బీసీ కాలనీ, సోమరాజు బావితో పాటు పట్టణంలోని పలు వార్డులలో మహిళలు వాకిళ్ళు అందంగా ముస్తాబు చేసి ముగ్గులు పరిచి బొమ్మెమ్మల తో తీర్చిదిద్దారు. హరిదాసుల వాళ్ళు, గంగిరెద్దుల వాళ్ల హరి కీర్తనాలతోసందడి చేశారు. డప్పు వాయుద్యాలతో గంగిరెద్దులను ముస్తాబు చేసి ప్రజల ముందు దండం పెట్టిస్తూ నాట్యమాడించారు. కుటుంబ సభ్యులకు గంగిరెద్దు తో దండం పెట్టించారు. కాళ్లకు గజ్జలు కట్టి చిడతలు తాంబూరతో ఆడి పాడారు. చిన్నారులు, యువత మాంజా దారంతో పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు.పతంగుల అమ్మకాలు పట్టణంలోని దుకాణ సముదాయాల వద్ద ముందు రోజు నుండే అమ్మకలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పండుగ ముందు 4 రోజుల నుండే వైన్స్, కిరాణా షాపులు, నూనె షాపులు, బట్టల షాపులలో బట్టలు, కిరాణా సామాను వినియోగదారులు కొనుగోలు చేశారు. బంధుమిత్రులతో ప్రతి గృహం కళకళలాడుతూ కనిపించింది. గృహిణులు వివిధ రకాల పిండి వంటలు పిండివంటలు చేశారు. మాంసం కొనుగోలు కోసం ముందు రోజు నుండే పదిమంది ఒక దగ్గర చేరి గొర్ల కాపరుల దొడ్ల వద్ద

ఒక్కో పోటేలు,మేక ని దాదాపు 8,000 రూపాయల నుండి 12,000 రూపాయల వరకు కొనుగోలు చేశారు. మార్కెట్లో కిలో మటన్ 800 నుండి 1000 రూపాయల వరకు ప్రస్తుతమే వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. వెయ్యి రూపాయల వరకు మాంసం కిలో చొప్పున అమ్మే అవకాశం ఉందనిపట్టణంలోని మాంసం వినియోగదారులు పేర్కొన్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఎండి ఇద్రీసు అలీ పట్టణ ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఆనందోత్సవాల మధ్య పండగ నిర్వహించుకోవాలన్నారు. పండగ సందర్భంగా గత మూడు రోజుల నుండి ఆలేరు పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై సందర్భంగా వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులతోరద్దీగా మారింది. హైవేపై పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి. కనుమ పండగల కోసం ప్రజలు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు..


ఆలేరుటౌన్


ఆలేరుటౌన్

భువనగిరిరూరల్ : భువనగిరి మండల వ్యాప్తంగా శనివారం భోగి వేడుకలను రంగురంగుల హరివిల్లులతో ముగ్గులను, ఆకాశంలో గాలిపటాలను ఎగురవేస్తూ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఉదయం భోగి మంటలను వేసి ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్నారు. ఇంటి ముందు వివిధ రంగురంగులతో ప్రత్యేక ముగ్గులు వేసి భోగి గొబ్బెమ్మలను పెట్టారు. యువకులు చిన్నసి పెద్ద తేడా లేకుండా గాలిపటాలను ఆకాశంలోకి ఎగరవేశారు. వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాపురం, బస్వాపురం, చందుపట్ల, నాగిరెడ్డిపల్లి, నమత్ పల్లి, చీమల కొండూరు గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బిఎన్ తిమ్మాపురం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగిమంటలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి,చీమల కొండూరు సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్, ఐద్వా నాయకురాలు, హనుమాపురం మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి నరసింహ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, నమాత్ పల్లి సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, చందుపట్ల సర్పంచ్ చిన్నం పాండు, అనాధపురం సర్పంచ్ ఏదునూరి ప్రేమలతో మల్లేశం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల నాగరాజు, ఎడ్ల కొండల్ రెడ్డి వల్లందాస్ పరమేష్ కుమార్ , పిన్నం ఉప్పలయ్య మోర రామ్ రెడ్డి నకిరేకంటి జనార్ధన్ కొండల్ విగ్నేష్, నరేష్, రాజు, మహిపాల్, శ్రీను పాల్గొన్నారు


భువనగిరిరూరల్

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ -బీబీనగర్

యువత క్రీడల్లో రాణించాలని రావిపహాడ్ గ్రామ సర్పంచ్ ఆవుర్ల పద్మ శ్రీశైలం అన్నారు, శనివారం నాడు గ్రామంలోని క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని గ్రామ పాలకవర్గ సభ్యుడు యంజాల బాలకృష్ణ ఉచితంగా పంపిణీ చేశారు, సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రిడలతో పాటు చదువు ల్లో రాణించాలని ఆశ బావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొంతం భాస్కర్, గ్రామస్తులు వెంకటేష్, గణేష్, నరసింహ, యువజన సంఘాల అధ్యక్షుడు మహేష్, యువకులు బాలరాజ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకను వెలికితేసేందుకు ఐద్వా బహుముఖ కార్యక్రమాలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ - భువనగిరి

మహిళల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించడం కోసం ఐద్వా అధ్వర్యంలో బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ తెలిపారు. సీపీఐ(ఎం) నాయకులు బట్టుపల్లి శ్రీనివాస్,ఉదయగిరి శ్రీనివాస్‌ల జ్ఞాపకార్థం సంక్రాంతి సందర్భంగా శనివారం ఐద్వా అద్వర్యంలో పట్టణంలోని బహార్ పేటలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసిన అమరవీరులు బట్టుపల్లి శ్రీనివాస్, ఉదయగిరి శ్రీనివాస్ లు మరణాంతరం కూడా బహుముఖ కార్యక్రమాల రూపంలో ప్రజల మధ్యనే ఉంటారని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంటి ముందు ఆడపడుచులు అందంగా వేసుకునే ముగ్గులను పోటీల రూపంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఐద్వా పట్టణ అద్యక్షురాలు కల్లూరి నాగమణి, ఉదయగిరి సుజాత వ్యవహరించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి భావన,ద్వితీయ బహుమతి రజీత,తృతీయ బహుమతి నవ్యశ్రీకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు దండు స్వరూప, నాయకురాలు బాలమణి, దండు ధనలక్ష్మి , స్వాతి, అనిత,లక్ష్మీసరిత పాల్గొన్నారు.


భువనగిరి


సంస్థాన్‌నారాయణపురం

కుల మతాలకతీతంగా సామూహిక ముగ్గుల పోటీల కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దంపతులు మాధవి సత్యనారాయణ హాజరయ్యారు. ముగ్గులన్నిటిని వీక్షించారు. ప్రతిభచూపించిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ,దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య శ్రీ బండారు రవివర్ధన్ యూత్ సభ్యులు ఈశ్వర్ బాబు రవి సాయి ప్రభాకర్ నర్సింగ్ రావు స్వామి బాబు రాజేష్ శ్రవణ్ మధుబాబు రాజలింగం మైసయ్య పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట : మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగు లోకి తెచ్చేందుకు క్రీడలు రంగవల్లులు ఉపయోగపడతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ఆ పార్టీగ్రామ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రథమ బహుమతి సీసా చందన, ద్వితీయ బహుమతి సీస వర్ష, తృతీయ బహుమతి కళావతి అందుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శి కాలే స్వామి అధ్యక్షత న నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్ , ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి ,పత్తి నరసింహ ,రేగు మల్లేష్ ,వార్డ్ మెంబర్ గుర్రం కిషన్ ,రేగు సుజాత ,కాల్లే వెంకటేష్ పాల్గొన్నారు.


వలిగొండ

బొమ్మలరామారం : మండలం ఫక్కీర్ గూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో మొదటి బహుమతి కల్పన, రెండవ బహుమతి జోగు గీతాంజలి, మూడో సుమలత ,మొదటి బహుమతిగా 5 తులాల వెండి ని జగ్గర్ల బాల్ నర్సింహ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు శంకర్ ఆనంద్, రామ క్రిష్ణ అందజేశారు .రెండవ మూడవ బహుమతి గ్రామపంచాయతీ తరపున చీరలు సర్పంచ్ మెడ బోయిన గణేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు మెడ బోయిన మల్లేష్ ,ఉపాధ్యక్షులు మల్లెబోయిన కిష్టయ్య, మెడబోయిన ప్రభాకర్, జోగు హరినాథ్, వెంకటేష్ .శంకరయ్య శంకరయ్య, మల్లేష్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : సంక్రాంతి పర్వ దిన సందర్భంగా ముగ్గులు బాలెంల సైదులు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంగమ్మ గూడెం ప్రైమరీ పాఠశాలలో బాలెంల సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మహిళలందరు అధిక సంఖ్య లో రంగోలి పోటీలలో పాల్గొన్నారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందచేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి అని ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు భోగి, సంక్రాంతి, కనుమ, శు


బొమ్మలరామారం

భాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో తుప్పతి బీరప్ప, చిన్నం గణేష్,బాలెంల కృష్ణ బయ్యా బిక్షం, దాసరి సత్తయ్య, చిన్నం రాములు ,నరేందర్ రెడ్డి, వెంకన్న సకినాల బాలరాజు, కంచి నరేష్,అలుగు పెల్లి సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలో ఆవాస గ్రామం మంగమ్మగూడెంలో టీవీయూవీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బాలెంల సైదులు ఆద్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. టౌన్ , మంగమ్మగూడెంలో రెండు గ్రామాలలో వేరువేరుగా ప్రదమ బహుమతి రూ.2116,ద్వితీయ బహుమతి రూ.1516,తృతీయ బహుమతి రూ.1116,బాలెంల సైదులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలలందరికి కన్సోలెషన్ గిఫ్ట్ టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈకార్యక్రమాలలో తుప్పతి బీరప్ప ,చిన్నం గణేష్, బాలరాజు, బిక్షం, చిన్నం రాములు ,దాసరి సత్తయ్య, బాలెంల కృష్ణ , భయ్యా బిక్ష ,నరేందర్ రెడ్డి ,డప్పు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట

సంస్థాన్‌నారాయణపురం : సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్టు సహకారంతో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి , సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు మాట్లాడుతూ మహిళల్లో సృజనాత్మకత ను వెలికి తీసే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కమిటీ లను అభినందించారు. ప్రతి సంవత్సరం ట్రస్ట్ సహకారంతో గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు, ఆగస్టు 15 సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నారు.ఉచితంగా వినాయక మట్టి విగ్రహాలను,రక్తదాన శిబిరం లు ఏర్పాటు చేసి యువకుల నుండి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కి రక్తం అంద చేస్తున్నారు.ఈ సంధర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఆటల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి పిట్ట రాములు, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్, రెడ్డి,వార్డ్ సభ్యులు పిట్ట రామచంద్రం, కొత్త శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దొంతగాని అమరేందర్,నాయకులు శివసెట్టి లాలయ్య, పంకర్ల యాదయ్య, బోయిని మల్లేష్, వంగూరి సాయికిరణ్, నడికుడి నర్సింహ, చెరుకు వెంకటేష్, కర్నాటి నరేష్, సుక్క రవి, లింగస్వామి, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అడ్డగూడూరు

వలిగొండ : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎస్ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు ఎఫ్ ఎస్ సి ఎ సభ్యులు బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఐదు పాముల రవీంద్ర నగదు బహుమతి రూ 15వేల 116 విజేతలకు వ్యవస్థాపక అధ్యక్షులు పబ్బు ఉపేంద్ర బోస్ తో కలిసి శనివారం అందజేశారు మొదటి బహుమతి పెద్ద బోయిన శిరీష రూ 50 16 రెండవ బహుమతి పెద్ద బోయిన పరమేశ్వరి రూ.3016 మూడవ బహుమతి పిట్టల శాలిని 20 16 కన్సోలేషన్ పదిమందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఐటి పాముల సత్యనారాయణ కొండూరు బాలరాజు భాస్కర్ ప్రభాకర్ కూర శ్రీనివాస్ కాసుల వెంకన్న పబ్బు వెంకటరమణ పాలకూర వెంకటేశం పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు .



మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ - భువనగిరి

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఉస్మాన్ షరీఫ్ కోరారు. శనివారం భువనగిరి హనుమాన్ వాడలో నవతెలంగాణ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన చిన్నారులకు, మహిళలకు అభినందనలు తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు పై పోరాటం చేయాలంటే మార్క్సిజం దృక్పథం కలిగి ఉండాలన్నారు. వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ వైస్ చైర్మెన్ కొలుపుల వివేకానంద, డాక్టర్ కె. జాహ్నవి మాట్లాడుతూ మహిళలు మానసిక ధైర్యంతో ఉండాలన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొని తమలో ఉన్న నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాలంబన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్లమెంట్లో 33శాతం మహిళా రిజర్వేషన్ కోసం పాలక పక్షమైన బీజేపీ, ప్రతిపక్షం కాంగ్రెస్ నోటితో నవ్వి నొసలతో ఎక్కిరించే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మహిళలు ఐక్యతతో చైతన్యవంతంతో తమ హక్కుల కోసం పోరాడాలని కోరారు. అనంతరం నవతెలంగాణ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన నిర్వహించిన కబడ్డీ విజేతలు రాజాపేట సోషల్ వెల్ఫేర్ ద్వితీయ స్థానం పొందిన కీసర సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బర్ల వెంకటేష్, ఆరే విజయ్ కుమార్, గీస అంజయ్య, వడ్డె కృష్ణ, కొలుపుల శ్రీనిజ, కొలుపుల సహనా గీస శ్రవణ్, తంబు వంశీ, అజయ్ సింగ్, అరిగే విక్రాంత్ పాల్గొన్నారు.

ప్రజాఉద్యమాలను బలపర్చాలి

- సీపీఐ(ఎం) ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



సీపీఐ(ఎం) ప్రజా సంఘాల్లో చేరి ప్రజా ఉద్యమాలను బలపరచాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దొంతగోని పెద్దులు,జి. శ్రీనివాసచారి,కోరారు. శనివారం మండలంలోని పుట్టపాక,అల్లం దేవి చెరువు, సేరిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ఆ పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్వచ్ఛందంగా ఆ పార్టీ ప్రజాసంఘాలలో చేరాలని కోరారు.ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుపు పోరాటాలను బలపరచాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ స్వయం ప్రతిపత్తి కలిగిన ఈడీ, సీబీఐ, ఐఎన్ఏ, కోర్టులను నీతి ఆయోగ్ ను తమ జేబు సంస్థలు గా మార్చుకొని దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రశ్నించే గొంతుకులను ఉక్కు పాదంతో అనిచి వేస్తుందన్నారు.సబ్సిడీ బియ్యాన్ని కోతపెట్టే ఆలోచనతో ఉందన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించి కూలీల కడుపులు కొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యుత్తు చట్టాలను తెచ్చి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్తును ఎత్తివేయాలని చూస్తున్నదన్నారు. ప్రమాదకరంగా మారిన కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నది పేదల కడుపులు కొట్టి కార్పొరేట్ శక్తుల జేబులు నింపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రయత్నాలను తిపి కొట్టాలంటే భవిష్యత్తులో రైతులు వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత,మండలం వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జనగల నరసింహ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ సిపిఐ(ఎం) నాయకులు పిట్ట రాములు,అల్లం దేవి చెరువు గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, గుంటూరు సుదర్శన చారి, కర్తల బిక్షమయ్య,గుండు లింగస్వామి బద్దం జగన్ రెడ్డి. గుండు దశరథ . అల్లం దేవి చెరువు గ్రామ కమిటీ కార్యదర్శి గుండు జంగయ్య. ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గుండు నరసింహ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని ఆకుతోటబావితండ గ్రామానికి చెందిన కేతావత్ రవీందర్, కేతావత్ రేణుక మధు, ధారావత్ దివ్య ఆకాష్ లు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను శనివారం లబ్దిదారులకు సర్పంచ్ కేతవత్ సక్రమ, ఉప సర్పంచ్ కేతవత్ సాలమ్మ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మహేందర్ నాయక్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హాలవాత్ రెడ్డి, వార్డు సభ్యులు తిరుపతి, కెతావత్ జేమ్లా నాయక్, దరావత్ నరేష్, కెతావత్ సంతోష రవిందర్, కెతావత్ సింధుశ్రీనివాస్, నాయకులు, కెతావత్ రాజునాయక్, కెతావత్ సుధాకర్, కెతావత్ లింగం నాయక్ పాల్గొన్నారు.

ఎరుకల కుమార స్వామి వర్ధంతి

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు ఎరుకల కుమార స్వామి 31వ వర్ధంతిని గ్రామ కార్యదర్శి దార్ల దుర్గయ్య,అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దత్తాయపల్లి చౌరస్తాలోని ఆయన స్మారక స్థూపం వద్ద ఆ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాకారులు దార్ల దుర్గయ్య, జేరిపోతుల కరుణాకర్,డప్పు శంకర్ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో, కుటుంబ సభ్యులు, ఎరుకల లింగమ్మ,శ్రీనివాస్ గౌడ్,స్వామి గౌడ్,వెంకటేష్ గౌడ్, ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహింగీర్,స్థానిక సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ ఎంపీటీసీ గిద్దే కర్ణాకర్, ఉప సర్పంచ్ గొప్ప సిద్ధా రెడ్డి, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య,కొండాపూర్ వెంకటేశం,వార్డు సభ్యులు,జెరిపోతుల చంద్రయ్య,దానబోయిన నర్సమ్మ బొందయ్య, గుంటి కేతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జై మందిర్‌ను దర్శించుకున్న ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ప్రముఖ జైన్ మందిరంను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపీపీ గంధ మల్ల అశోక్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు బాలరాజు గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ .వార్డు సభ్యులు రాజశేఖర్. కరుణ రాజు .పార్టీ నాయకులు మహేష్. కాటంరాజు. భాస్కర్ .వీర మల్లయ్య. జగతయ్య ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, 18వ వార్డు కౌన్సిలర్ అందె శంకర్ ,ఐదవ వార్డు కౌన్సిలర్ ఆబోతుల కిరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ ,రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు అయితగోని వేంకటేశ్వర్లు , జిల్లా కోశాధికారి ఎర్రబెల్లి నాగమల్లు, క్యాలెండర్ల దాతలు పాల్గొన్నారు.



అమరుల ఆశయాలు కొనసాగిస్తాం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

అమరుల ఆశయాల కొనసాగిస్తామని సిపిఐఎం జిల్లా నాయకులు జి శ్రీనివాసచారి అన్నారు. శనివారం మండలములోని. శేరిగూడెంలో సీపీఐ(ఎం) సీనియర్.నాయకులు,మాజీ.సర్పంచి కీసరి రామచంద్రారెడ్డి వర్ధంతి సభలో అయన మాట్లాడారు.రామచంద్రారెడ్డి కనకనాలగూడెం గ్రామపంచాయతికి సర్పంచిగా ఎన్నికై గ్రామంలో విద్యుత్, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు,ప్రభుత్వ. భూములు ఇప్పించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు.అదేక్రమములో వ్యావసాయకూలీలకు,రైతులను ఐక్యం చేసి పార్టీని ముందుకు తీసుకపోవటంలో ముందు ఉండేవాడన్నారు.కార్యకర్తలు రామచంద్రారెడ్డి ఆశయాలు ముందుకు తీసుకపోవాలనికోరారు.ఈ.కార్యక్రమములో ఆ పార్టీ నాయకులు గ్రామ శాఖ కార్యదర్శి గుంటాజు సుదర్శన్చారి, మండల కమిటీసభ్యులు కర్తాల బిక్షం, బద్దం మల్లారెడ్డి,బండారు మల్లారెడ్డి. గుంటోజ్.వెంకటచారి,గుంటోజు క్రి ష్ణయ్య యస్. సతీరెడ్డి,కుటుంబసభ్యులు కీసరి పర్వత్ రెడ్డి,భూపతిరెడ్డి,పురుషోత్తం రెడ్డి, సంధ్య,బిఆర్ ఎస్.నాయకులు ఆర్.గిరి,పొట్ట.నరేందర్,అంజయ, సిపిఐ.నాయకులు ఈద.మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.



కల్లు, గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

నవ తెలంగాణ -రామన్నపేట

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక అత్యవసర నిధులు కేటాయించాలి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలలో గీతకు రావలసిన పోతుతాల్లు ఇంతవరకు గోలలు వేయలేదని, ఏవో కొన్ని వేసిన వాతావరణ మార్పుల వల్ల తాళ్లకు మేర పెట్టిన కళ్ళు పారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గీత వృత్తిని నమ్ముకొని బ్రతికే కార్మికులకు పండుగ రోజుల్లో కూడ పస్తులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గీతన్నలకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి కుటుంబానికి 50వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కునూరు మల్లేశం, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, పలసం కనకయ్య, మామిడి లింగస్వామి, పల్లె సత్యం, కల్లూరి జంగయ్య, కొండ శేఖర్, వీరమల్ల లక్ష్మీనారాయణ, వీరమల్ల నరసింహ, ఎర్ర మహాలింగం, గోపగోని అశోక్, శంకరయ్య పాల్గొన్నారు.



ఆత్తమ అవార్డుకు ఎంపికైన తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్

నవతెలంగాణ -తిరుమలగిరి

హనుమకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ రామానుజ కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా 2021- 22 సంవత్సరానికి గాను క్లబ్ ఆధ్వర్యంలో గొప్పగా విశిష్ట సేవలను అందించడంలో ఉత్తమ లయన్స్ క్లబ్ గా తిరుమలగిరి మండలంగా పరిగణించి వారికి అవార్డు లు. పంపిణీ చేయడం జరిగింది.బెస్ట్ క్లబ్ అవార్డ్స్, మరియు బెస్ట్ రూరల్ క్లబ్ బ్యానర్ అవార్డు, మరియు బెస్ట్ ట్రెజరర్ అవార్డు, బెస్ట్ సెక్రెటరీ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ చాటర్ ప్రెసిడెంట్ అవార్డు పొందడం జరిగినది. ఉత్తమ క్లబ్ అధ్యక్షుడిగా ఇమ్మడి వేంకటేశ్వర్లు,కార్యదర్శిగా కందుకూరి కృష్ణమాచారి,కోశాధికారిగా జలగం రామచంద్రయ్య గౌడ్ లు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ సురేష్ కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు ఇప్పుడు డిసి కృష్ణమాచారి మరియు రాపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ లో ఘనంగా బోనాల పండుగ

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీలో గౌడ, యాదవ, ముదిరాజ్ కులస్థులు సంక్రాంతి పండుగను ప్రత్యేక తరహాలో జరుపుకున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి ముందు రోజు భోగి పండుగ రోజున వారు బోనాలు చేసి నైవేధ్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. భోగి పండుగ రోజున శనివారం భక్తి శ్రద్ధలతో మహిళలు బోనాలు చేసి గౌడ మహిళలు బిక్కేరు వాగు, ఇందిరానగర్ సమీపంలో ఉన్న కంఠ మహేశ్వరస్వామికి, ముదిరాజ్ లు పెద్దమ్మ తల్లి, గంగదేవమ్మకు, మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో యాదవులులింగమంతులస్వామికి బోనాలు నైవేధ్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మత్స్యపారిశ్రామిక సొసైటీ, పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పెద్దమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లోమత్స్యపారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు మన్నె భీమయ్య, పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరె శ్రీనివాస్, దాసరి సోమయ్య, మొల్కల రమేష్, కోమటి మత్స్యగిరి, కనుకు రాజు, బుంగపట్ల



శ్రీహరి, కోమటి జనార్దన్, గౌడ సంఘం నాయకులు లోడె యాదగిరి, బుర్ర లచ్చయ్య, సూదగాని కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, గనగాని ఆంజనేయులు, బుర్ర సంతోష్, బీసు రాంబాబు, కృష్ణ, రమేష్, రామచంద్రు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం దాచారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణం నిర్వహించారు. రేగుల శ్రీనివాస్, రాజేశ్వరి దంపతుల సహకారంతో కల్యాణోత్సవం నిర్వహించగా ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా కల్యాణ మండపం ఏర్పాటు చేసి ఆలయఅర్చకులు పిఠాపురం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల పండువగా కల్యాణాన్ని తిలకించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో దాచారం ఆలయ ధర్మకర్తలు అక్కెనపల్లి వాసుదేవరావు, అక్కెనపల్లి నర్సింహారావు, అక్కెనపల్లినఘురాం, సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి, సూరారం యాదగిరి, మాజీ సర్పంచులు కడమంచి వస్తాద్, జినుకల మల్లయ్య, రిటైర్డ్ హెచ్ఎం ఆకవరం వల్లభాయ్, వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి, ఆలయ చైర్మన్ పసునూరి చంద్రారెడ్డి, గుండగోని రామచంద్రు



తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ధనుర్మా సంవత్సరాల్లో భాగంగా మండల కేంద్రంలో శనివారం గోదా దేవి, రంగనాయక స్వామి ధనుర్మాసోత్సవం లో భాగంగాఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, మంగళగిరి వరదరాజులు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో శ్రీ గోదాదేవికి శ్రీ రంగనాయక స్వామికి ముత్యాల తలంబ్రాలతో పట్టు వస్త్రాలు సమర్పించి భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్చారణాల మధ్య కళ్యాణం నిర్వహించారు. అభిషేకం నిర్వహించారు. అర్చన తిరుప్పావై అనుసంధానం, ఆరగింపు ప్రబంధములోని సమయంలో భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. భోజనాలు చేశారు.ఉదయం శ్రీ రంగనాథ స్వామి కి పాలాభిషేకం నిర్వహించారు. జంటలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినిపించుట తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. మహిళా భక్తులు విష్ణు సహస్రనామం పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ మోర్తాల గోపాల్ రెడ్డి, పవన్ పంతులు,పషికాంటి శ్రీనివాసు, యేలుగుల కుమారస్వామి,బీర్కూరి ప్రదీప్, నంద గంగేష్, పత్తి సతీష్, పాస్ కంటి కృష్ణ , సోమిశెట్టి మహేందర్, యేలుగల సాయి , ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.



అడ్డగూడూరు : మండలకేంద్రంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాదస్వామి మరియు శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఉప్పునూతల ప్రవీన్ రెడ్డి శైలజ ,ఉప్పునూతల ప్రజ్యోత్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం తిలకించారు. ఆలయ పూజారి కాటూరి వెంకటాచార్యులులతో పాటు ప్రత్యేక వేద పండితులు కొండపాక నర్సింహాచార్యులు ,పాలకుర్తి సీతారామశర్మ ,లక్ష్మణశర్మ ,సదాశివశర్మలు కళ్యాణమహెూత్సవం అంగరంగవైబోగంగా నిర్వహించారు.సాయంత్రం ఎడ్లబండ్లతో గుడిచుట్టు ప్రదక్షణలు నిర్వహించారు. ఈకళ్యాణం ఏటా బోగి పండుగ రోజు నిర్వహించడం విశేషం ఈకళ్యాణ మహెూత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తి శ్రద్ధలతో కళ్యాణం తిలకించి మొక్కలు చెల్లించారు.

భూదాన్పోచంపల్లి : భూదాన్ పోచంపల్లి శనివారం భోగి పండుగను



పురస్కరించుకొని ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి రంగనాయకుల స్వామి కల్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గోదా రంగనాయకుల స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కల్యాణ ఉభయదాతలు గంజి శంబులింగం వసుమతి దంపతులు ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణ మధ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, మిషన్ భగీరథ లక్ష్మణ్, కోట సత్తిరెడ్డి, భోగ చంద్రశేఖర్, భోగ సిద్ధిరాములు, పాలాది యాదగిరి, ఆలయ అర్చకులు చిలకమర్రి వంశీకృష్ణచార్యులు పాల్గొన్నారు.

భోగి విశిష్టత చెప్పేదే భోగి మంటలు

నవ తెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక 48 వ వార్డు వాణిజ్య భవన్ సెంటర్ వద్ద సుమన్ యువసేన ఆధ్వర్యంలో భోగిమంటలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గుండా వెంకన్న గోపారపు రాజు మాట్లాడుతూ మనలో ఉన్న చెడును తొలగించి మంచికి స్వాగతం చెప్పటమే భోగిమంటల ఉద్దేశం అన్నారు. అంతరించి పోతున్న సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నేటి యువతకు ముఖ్యంగా భోగి మంటల విశిష్టతను తెలియ జేయడానికి కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 48వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బ్రాహండ్ల పల్లి మురళీధర్ ,శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు నరేంద్ర విద్యాసాగర్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గుండా రమేష్, బొల్లం సురేష్, ఈగ లక్ష్మయ్య, బండారు సుధాకర్ సతీష్ , కర్నాటి రంగయ్య,చందా రాజశేఖర్ ,బచ్చు పురుషోత్తం కొండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండలంలోని అని గ్రామాల్లో సంక్రాంతి భోగి పండుగను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు తెల్లవారుజామున తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులతో గొబ్బెమ్మలతో తెలుగు లోగిళ్ళు కళకళలాడుతూ భోగి మంటలతో భోగి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ని శనివారం హైదరాబాదులో ఆయన నివాసంలో మర్రిగూడ మండల బీఆర్ఎస్ నాయకులు చెరుకు లింగంగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మర్రిగూడ మండలంలో కౌండిన్య భవనానికి నిధులు కేటాయించాలని, మండలంలోని ప్రతి గ్రామ గౌడ సంఘానికి పదెకరాల భూమి కేటాయించి ఈత చెట్ల పెంపకానికి ప్రోత్సహించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిరి యాదగిరి, అశోక్‌గౌడ్, యాదగిరిగౌడ్, మల్లేష్‌గౌడ్, రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-దేవరకొండ

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మాధవరం సునీత జనార్ధన్‌రావు, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, టీవీ యాన్ రెడ్డి, దేవేందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బండారి హనుమంతు మృతికి సంతాపం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పైలాన్ కాలనీలోని బండారు హనుమంతు శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన మృతదేహాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ. కోటిరెడ్డి సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బండారు హనుమంతు మృతి పట్ల అయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు నందికొండ మున్సిపాల్ కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు, ఈర్ల రామకృష్ణ, మంగతా నాయక్, ఏఐబిఎస్ఎస్ సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్, అంజి, రాజు, కృష్ణ, గిరి, తదితరులు పాల్గొన్నారు.

రాజీలేని పోరాటాలు నిర్వహించేది ఏఐటీయూసీ

నవతెలంగాణ-మునుగోడు

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐటీయూసీ 2023 డైరీనీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏఐటీయూసీ సంఘం కార్మికుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈద యాదయ్య, కోశాధికారి భీమనపల్లి స్వామి, మాలాద్రి, ఏసరాని వెంకన్న, దొమ్మాటి వెంకన్న, ఏరుకొండ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ సురేందర్ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సంపెంగల సురేందర్ మృతి ఎంతో బాధాకరమని కొండమల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సురేందర్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన స్వగ్రామమైన తెల్దేవరపల్లి గ్రామంలో శనివారం సురేందర్ ప్రార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి, అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేందర్ గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి పత్రికలో విధులు నిర్వహిస్తూ ఎన్నో వార్తలు రాశారని ఆయన జ్ఞాపకాలు మరువలేని అన్నారు. ఇలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. వీరి వెంట సీప పల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఆర్.రవి నాయక్ ,తోటి జర్నలిస్టులు గిరిధర్, శ్రీనివాస్‌రెడ్డి, డీ.అశోక్, రాము, ముత్యాలు, శ్రీధర్, మైనుద్దీన్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస మహోత్సవం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్ శ్రీ ఆల్ వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 42వ మార్గలి ధనుర్మాస మహెూత్సవం ముగింపు రోజున భోగి పండుగ సందర్భంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వాళ్ల తిరుకళ్యాణం మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్ధన్ అధ్యక్షులు ముషం రామస్వామి రాపోలు యాదగిరి పిల్లల మరి లక్ష్మయ్య గుర్రం బిక్షం కేబుల్ టీవీ శ్రీనివాస్ ఆనందం కృష్ణయ్య మిరియాల వేణు చెరుపల్లి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం రుక్మిణీ సత్య బామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణం భక్త జనుల మధ్య కన్నుల పండుగల జరిగింది. ఆలయ అర్చకులు భీష్మ చారి అర్చల బృందం విశ్వక్షేన పూజ , స్వస్తి పున్యాహ వాచకం, కంకణ ధారణ,చేసి అనంతరం కళ్యాణం జరిపించారు ,ఆలయ చైర్మన్ నర్ర మోహన్ రెడ్డి , గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి , ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, డా " రాచమల్లు శ్యామ్ సుందర్ పాలక మండలి సభ్యులు, గ్రామ భక్తులు తలంబ్రాలు ,వడి బియ్యాలు సమర్పించారు,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మూడు రోజులలో 45 పశువులు మృతి

నవతెలంగాణ-నాంపల్లి



మూడు రోజుల వ్యవధిలో 45 పశువులు మృతి చెందిన ఘటన నాంపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా, నేరేడు కొమ్ము మండలం, కాచరాజుపల్లికి చెందిన నేతల కృష్ణయ్య, నేతల బచ్చయ్య ఇద్దరు అన్నదమ్ములు వృత్తిరీత్యా పశువుల పెంపకంతో జీవనం సాగిస్తున్నారు. కాచరాజుపల్లి అటవీ ప్రాంతంలో గడ్డి సరిపడా లేకపోవడంతో ఇద్దరు అన్నదమ్ములు వారికి ఉన్న 250 పశువులను తోలుకొని మేపుకుంటూ చింతకుంట్ల గ్రామం మీదుగా నాంపల్లి మండలం, మేళ్లవాయి సమీపానికి బుధవారం సాయంత్రం చేరుకుని ఒక రైతు పత్తి చేనులో రాత్రి పడుకున్నారు. గురువారం తెల్లవారేసరికి పది పశువులకు పైగా చనిపోయి ఉండడం చూసి నాంపల్లి పశువుల ఆసుపత్రికి సమాచారం ఇవ్వగా ఆసుపత్రి వైద్యులు సంఘటనా స్థలానికి వెళ్లి సొల్లు కార్చుతూ నీరసంగా ఉన్న పశువులకు చికిత్స అందించారు. అయినప్పటికీ శుక్రవారం ఉదయం వరకు మరి కొన్ని పశువులు మరణించడం జరిగింది. శుక్రవారం పశు వైద్యులు డాక్టర్ స్వాతి ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి ఒక పశువును పోస్టుమార్టం నిర్వహించి పరీక్షలకు పంపించడం జరిగింది. రాత్రి వరకు పశు సంవర్ధక శాఖ నల్లగొండ జెడి యాదగిరి, ఏడి విశ్వేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మర్రిగూడ, పోలేపల్లి పశు వైద్యులు స్వామి, పాల్ లతో కలిసి పశువులకు చికిత్స అందించారు. అయినప్పటికీ శుక్రవారం సాయంత్రం నుండి శనివారం ఉదయం వరకు మరో 13 పశువులు మరణించడం జరిగింది. శనివారం యానిమల్ డిసీజ్ డయాగ్నొస్టిక్ లేబరేటరీ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన పశువును పోస్టుమార్టం నిర్వహించి కావలసిన అవయవాలను సేకరించి పరీక్షల నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. కలుషిత నీరు తాగడం వలన పశువులు మరణించడం జరిగిందని వైద్యులు ప్రాథమికంగా తెలియజేస్తున్నారు. అనుమానంగా కనిపించిన ప్రతి పశువుకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చింతకుంట్ల గ్రామ సమీపంలో నాటువేసిన వరి పొలాల నుండి గుళికలు తో కలిసిన నీరు వాగులోకి వచ్చి ఆ నీటిని త్రాగడం వలన పశువులు మరణిస్తున్నాయని పశువుల యజమాని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు మొత్తం 45 పశువులు మరణించడం జరిగిందని, అందులో 13 ఆవులు నెల రోజుల లోపు చిన్న దూడలు కలిగిన పశువులు ఉన్నాయని పశువుల యజమాని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుపోషణ ద్వారానే తాము జీవిస్తున్నామని, తమకు భారీగా కోలుకోలేని విధంగా నష్టం జరిగిందని తమకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

మహిళల్లో అభివృద్ధి చైతన్యం పెంచదానికి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నల్లగొండ



మహిళలలో అభివృద్ధి చైతన్యం పెంచడానికి వాడ వాడలా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యురాలు భూతం అరుణకుమారి అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సీపీఐ(ఎం) 5 వ వార్డు బీటీఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి పేరుమల్ల విజయ్ కుమార్, రమ్య, విజయ, గాయత్రి , ఊర్మిళ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



చండూరు : మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని బోడంకపర్తి సర్పంచ్ మంచి కంటిరాణి వెంకటరమణఅన్నారు. శనివారం బోడంపర్తి గ్రామంలో సంక్రాంతి సందర్భంగాముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల పార్టీ నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహిళ నాయకురాలు గౌసియా బేగం, పుష్ప, వీణ, గంగమ్మ, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు కౌన్సిలర్ గోధుమ గడ్డ పద్మ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి మేడి ఝూన్సీ, రెండవ బహుమతి మంగళగిరి శిరీష, మూడవ బహుమతి స్రవంతిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల శివ, ఇమ్మడి రాంబాబు, కర్నాటి వెంకన్న, చొల్లేటి శ్రీకాంత్, కన్నె బోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలం ఖుదాబక్ష పల్లి గ్రామంలో శనివారం పీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, పోటా పోటీగా రంగు రంగుల ముగ్గులు వేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పార్వతమ్మ గిరేష్, పందుల కృష్ణ, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-చండూరు

డీవైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండలంలోని తేరట్టుపల్లి గ్రామం లో కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) చండూరు మండల ప్రధాన కార్యదర్శి బొట్టు శివకుమార్ హాజరై మాట్లాడుతూ చదువుతూ పోరాడు చదువుకోరాడు యువతి యువకులు చదువుతూపాటు విద్యార్థులు, యువతులు క్రీడలలో ముందుండాలని యువతకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు ఆచ్చినశ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, పబ్బు మారయ్య, బండ ఆంజనేయులు బిజిలి శివ, కట్ట రవితేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు గౌరారం యాదగిరి రెడ్డి(68) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఆయన మృతి పట్ల మర్రిగూడ సిపిఐ మండల పార్టీ తీవ్ర సంతాపం తెలియజేయడం జరిగింది.

ఎంపీకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

నవతెలంగాణ-పాలకీడు

నల్లగొండ పార్లమెంటు సభ్యులు టిపిసిసి మాజీ అధ్యక్షులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలకవీడు మండలం బెట్టే తండా సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హుజూర్నగర్ లోని ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం గీత మందిర్లో శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహెూత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని అద్భుతంగా అలంకరించారు శుక్రవారం రాత్రి ఎదురుకోలు కార్యక్రమం చూడముచ్చటగా కొనసాగింది శనివారం ఉదయం గోదాదేవి తరుపున రంగనాథ స్వామి తరపున దంపతులు పీటలపై కూర్చొని శాస్త్రోక్తంగా వివాహం జరిపించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తమ భక్తి ప్రపోతుల చాటుకున్నారు. విగ్రహ ప్రతిష్ట తర్వాత మొట్టమొదటి కళ్యాణ మహెూత్సవం కావడంతో ఆలయ కమిటీ కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య, గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు పెళ్లికూతురు పెళ్లి కుమారుడు తరపున కళ్యాణ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గొల్ల వెంకట దుర్గాప్రసాద్ , కోశాధికారి వీరబ్రహ్మాల యాదగిరి, ఇతర కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మునుగోడు : మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో శనివారం శ్రీ వేణుగోపాల స్వామి గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులుచెలమల్ల నర్సింహారెడ్డి నిర్మల దంపతులు కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, ఆలయ చైర్మెన్ బోయ గాలయ , ఉప సర్పంచ్ ఆకుల అనిల్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ వార్డు మెంబర్ మునుకుంట్ల భూపాల్ పంతంగి రవి, పరమేష్ , రాజు , నాగ చారి, శ్యామ్ , శేఖర్ తదితరులున్నారు.

ముగిసిన ఉమ్మడిజిల్లా కబడ్డీ క్రీడొత్సవాలు

నవ తెలంగాణ- ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో మూడురోజులుగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా కబడ్డి క్రీడోత్సావాలు ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం రాత్రి గ్రామ పంచాయతీ వద్ద బహుమతులు ప్రదానం చేశారు. నూతనకల్ బిఎస్ వై స్పోర్ట్స్ యూత్ క్లబ్ ప్రథమ బహుమతి ముక్కుడు దేవులపల్లి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి ఏపూర్ చతుర్ద బహుమతి నడిగూడెం పంచమ బహుమతి తుమ్మలపెనపహాడ్ సాధించారు.సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు. నిర్వాహకులు క్రీడాపోటిలకు సహకరించిన వారిని సన్మానించారు.